


# షాపింగ్ బ్యాగ్ తయారు చెయ్యడం ఎలా

ఈ వీడియో లో మీరు అందమైనా మల్టీ పర్పస్ స్లింగ్ బాగ్ తయారు చెయ్యడం ఎలాగో నేర్చుకుంటారు ..చూసేవారు అసూయపడేలా మంచి బ్యాగ్ మీకు ఉంటే షాపింగ్ కు దాన్నే తీసుకెళ్తారు కదా ? ప్లాస్టిక్ బ్యాగ్ వాడకుండా ఉండడం చాలా సులువు, అంతే కదా .



సొ , మొదలు పెడదాము , మంచి సైజ్ లో ఉండే బ్యాగ్ తయారు చెయ్యాలంటే ముందుగా.

మనకు ధృఢమైనా ఒక కలర్ ఫుల్ ఫ్యాబ్రిక్ కావాలి , అది 18 అంగుళాల ఎత్తు , 34 అంగుళాల వెడల్పు  ఉండాలి , బాగ్ హేండిల్ అందంగా ఉండడమే కాదు , స్ట్రాంగ్ గా ఉండాలి ..మీ షాపింగ్ బరువును అది మోయగలగాలి ,  ఇంకా చాలా పూసలు , పిన్ లు కావాలి .

ఇక ప్రారంభిద్దాము







ఫ్యాబ్రిక్ ని వెడల్పు గాతిప్పండి ..రైట్ సైడ్ లో ఎదురెదురుగా వచ్చేలా చెయ్యండి..చివర్లు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి ..అవి కదలకుండా ఉండేందుకు వీడియో లో చూపించినట్టు పిన్ లు పెట్టండి ..టాప్ ఓపెన్ గా ఉంచడం మర్చిపోకండి.

తరువాత వస్త్రాన్ని మిషన్ దగ్గర వెళ్ళి కుట్టడం మొదలు పెట్టండి.

కుట్టు పేటన్ A గా సెట్ చెయ్యండి..కుట్టు పొడవు 2,3 మధ్యలో ఉండేలా సెట్ చెయ్యండి.

ఇక కుట్టండి , రివర్స్ స్టిచ్ లివర్ లాక్ ని ఉపయోగించి , రెండు చివర్ల వద్ద కుట్టు దృఢంగా ఉండేలా చూడండి ..పిన్ లు పెట్టిన దగ్గర నుంచి చివరి వరకు కుట్టు కుంటూ వెళ్ళండి .

దారం తెంపండి,కుట్టిన వైపు ఉన్న పిన్ లు తొలగించండి .

అవతలి వైపు కూడా సరిగ్గా ఇలాగే చెయ్యండి .










మీరు కుట్టిన అంచుల నుంచి దారాలు ఊడిరాకుండా ఓవర్ ఎడ్జ్ స్టిచ్ తో కుట్టోచ్చు.

అలా చెయ్యాలి అంటే స్టిచ్ పేటన్ సెలక్టర్ ని C గా సెట్ చెయ్యండి , స్టిచ్ లెంగ్త్ సెలక్టర్ ను , ఒకటి వద్ద సెట్ చెయ్యండి.

ఫ్యాబ్రిక్ సూది మధ్యలో ఉందా లేదా ? సరి చూసుకోండి. అలా చేస్తే సూది రంధ్రం కనిపిస్తుంది. సూది ఫ్యాబ్రిక్స్ చివరి అంచుల వరకు వస్తుందా లేదా ? అన్నది మిషన్ చక్రాన్ని చేత్తో తిప్పి చూడండి..చివర్లను జాగ్రత్త గా కుట్టండి..అంచులు చక్కగా దృఢం గా మంచి ఫినిషింగ్ .

ఫ్యాబ్రిక్ ని బయటికి తీసి రెండు వైపులా అదనంగా ఉన్నా దారాలను కత్తిరించండి..ఎక్కడైనా ఫ్యాబ్రిక్ నుంచి దారాలు ఊడితే మంచి ఫినిషింగ్ కోసం వాటిని కూడా కట్ చెయ్యండి .

ఒకే సారి పై చివర్ల ను మడవడం తో పాటు  హేండిల్ ని కుట్టడం ఎలాగో ఇప్పుడు చూద్దాము. ఏదో ఒక వైపు అంచు తీసుకొని రెండు సార్లు పావు ఇంచ్ చొప్పున మడవండి.. ఆ తరువాత మరో ఇంచ్ మడవాలి.   ఇప్పుడు స్లింగ్ హేండిల్ ఒక చివర తీసుకొని ఆ మడత లోకి చొప్పించండి..పొరలు కదలకుండా పూసలు పిన్ చేయండి.  అంచులను అలాగే చెయ్యండి .

పై అంచులను అలాగే ముడుస్తూ పిన్ లు గుచ్చుతూ చివరి వరకు వెళ్ళండి.. హేండిల్ లో మాత్రం మడత లేకుండా చూసుకోవాలి , హేండిల్ రెండవ  చివరన  బ్యాక్ మడతలు చొప్పించి మడవాలి..తరువాత పిన్ పెట్టాలి , ఒక సరిగ్గా ఫోల్డ్ చేసిన తరువాత పిన్ లు అన్నీ సారి చూసుకున్న తరువాత ఒక దాన్ని కుట్టోచ్చు.

స్టిచ్ పేటన్ సెలక్టర్ ను A కు మార్చండి , స్టిచ్ లెంగ్త్  సెలక్టర్ ను 2½  గా సెట్ చెయ్యండి . మడతపై నుంచి కుట్టుతూ  వెళ్ళండి. కుడుతున్నప్పుడు పూసల పిన్ లను తీసేయడం మర్చిపోవద్దు .

హేండిల్ స్ట్రాంగ్ గా ఉండాలన్న , ఫినిషింగ్ నీట్ గా ఉండాలన్న ఫోల్డ్ ఎక్కడుందో , అక్కడ నుంచే కుట్టుకుంటూ రావాలి వీడియో చూపించినట్లు మడత మొదటి  నుంచే కుట్టాలి.

కుట్ల పై నుంచి ఐన్ చెయ్యండి ,. బ్యాగ్ ను లోపల నుంచి కుడి వైపు బయటికి తియ్యండి , కార్నర్ లు షార్ప్ గా  ఉండేలా చూసుకోవాలి .

అంతే షాపింగ్ కి మీ కొత్త బ్యాగ్ రడీ..పాతదన్న నామోషి లేదు , పైగా పర్యావరణ అనుకూలమైనా షాపింగ్ బ్యాగ్ రడీ అయ్యిపోయింది .




సౌ , ఇలాంటివి మరిన్ని కుట్టడం మొదలు పెట్టండి..మీ చుట్టూ పక్కల ఉన్న స్నేహితులకు ,సన్నిహితులకు ఇవ్వండి.మన భూమి ని కాపాడేందుకు మీ వంతు ప్రయత్నం చెయ్యండి , ఇది ఇస్తే వాళ్ళు మిమ్మల్ని కచ్చితంగా ఇష్టపడతారు.